
## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 250 మంది విద్యార్థులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం జరిగాయి. దీనిలో మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 250మంది క్రీడాకారులు (విద్యార్థులు) పాల్గొన్నారు. క్రీడాపోటీలలో విద్యార్థులు ఉత్సాహంగ పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైస్‌ప్రసిడెంట్ కె.రాజశేఖర్, రాజులు పాల్గొని జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను వారు ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్, ఇతర పోటీలలో విజేతలుగ నిలిచిన వారికి ఆదివారం ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఆర్.ప్రభుకుమార్ పాల్గొని అందజేశారు. మేడ్చల్ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, విజయం సాధించి మంచి క్రీడాకారులుగ ఎదగాలని సూచించారు. ఈ నెల 30వ తేదీన కరీంనగర్‌లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో మేడ్చల్ జిల్లా టీమ్ పాల్గొని విజేతలుగా రాణించాలని సూచించారు. అథెటిక్స్ అసోసియేషన్ వైస్‌ప్రసిడెంట్ రాజు, లవకుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిలు శేఖర్, ప్రభుదాస్, దయాల్, పిఇటిలు సునీల్, సురేందర్, గోపాల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ భూపాలపల్లి సెక్రటరీ సమ్మయ్య, రంగారెడ్డి జిల్లా కోచ్ సాయిరెడ్డి, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## కేశవరంలో భువన విజయ సమూహా ఆత్మీయ సమ్మేళనం

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త** కేశవరంలో జికెఆర్ గార్డెన్‌లో భువన విజయ సమూహా ఆత్మీయ సమ్మేళనం మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలం మూడుచింతలపల్లి మండల పరిధిలోని కేశవరంలో భువన విజయ సమూహా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. అయితే 22జూలై 2020న భువన విజయ సమూహం ఏర్పాటు జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష,అభివృద్ధిలో భాగంగ ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రముఖ రచయితలు అందించిన కవితలు, వ్యాసాలు, సమీక్షలు తెలుగు వెలుగులో భవిషత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో భువన విజయం కృషి చేస్తుందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో భువన విజయం సమూహా ప్రతినిధులు బివి నారాయణ, ఎం.సరితారెడ్డి, జాతీయ రహదారులు వరంగల్ ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.విద్యాసాగర్, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరక్టర్ ఎంఎస్ కుమార్, కరుణశ్రీ, నాగరాజారావు, పూసపాటి రాజయ్య, కరుణాకర్, హరిప్రసాద్, జగదీశ్‌బాబు, ఉషా, సుధాకర్‌రెడ్డి, ఝాన్సీలక్ష్మి, అశోక్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌కు పట్టిన పీడ వదిలిస్తా..

- ఎమ్మెల్యే ఆనంద్ పై మండిపడ్డ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్
- రాంచెద్రారెడ్డిని ఆలింగనంతో ఆహ్వానించిన ప్రసాద్‌కుమార్
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో సింహం, పులి పోటీ పడితే..నక్క బయడిందని, ఈ సారి ఆ తప్పిదం జరగదని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు భారీ సంఖ్యలో చేరారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సామ రాంచెంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులను ప్రసాద్‌కుమార్ పార్టీ కండువాను కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రులమైన డాక్టర్ ఎ.చంద్రశేఖర్, తాను పోటీ పడటం వల్లనే ప్రస్తుత ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలుపొందారని, ఈ సారి ఆ తప్పిదం జరుగకుండా..జహిరాబాద్ నుంచి చంద్రశేఖర్, వికారాబాద్ నుంచి తాను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షలు రైతు రుణ మాఫీ చేస్తామని, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రూ.500 లకే వంట గ్యాస్ సిలండర్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులను ప్రధానంగా ఇబ్బందులకు గురి చేస్తే ధరణి పోర్టల్ ఎత్తివేసి అందరికి ఆమోద యోగ్యమైన కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను కేసీఆర్ గుంజుకొని, రియల్ వ్యాపారానికి తెర లేపారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూ యజమానులకు యాజమాన్య హక్కు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించనున్నామని, ఆ సమావేశానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ కోసం తాను ఎక్కువగా మాట్లాడనని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని కాగితాలకే పరిమితం అయ్యాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ కండువా కప్పుకొన్న వారికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇస్తామని చేవెళ్ల ఎంపి బహిరంగంగా అనడం సరైంది కాదని, ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేసే డబ్బు ప్రజల సొమ్ము అనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు మర్చి పోతున్నారని మండిపడ్డారు. ఎవరి జేబులోంచి తీసి ఇవ్వరని, పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన డబ్బును ప్రభుత్వ పథకాల రూపంలో ఇస్తారన్న విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచెంద్రారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో స్థానిక ఎమ్మెల్యే తో ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడ్డామని, వాటిని భరించే ఓపిక లేక తిరిగి సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చామని స్పష్టం చేశారు.

### నన్ను విడిచి వెళ్ళకన్నా..ఆలింగనంతో రాంచెంద్రారెడ్డిని ఆహ్వానించిన మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సామ రాంచెంద్రారెడ్డి ఆదివారం తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన రాకను పురస్కరించుకుని సభా వేదిక పైన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ రాంచెంద్రారెడ్డిని సాదరంగా ఆలింగనం చేసుకుని, అన్నా..తనను విడిచి వెళ్ళద్దని, గతంలో తాను ఎమ్మెల్యే గెలుపొందెందుకు కృషి చేసిన ముఖ్య నాయకులలో మీరున్నారని అప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొగడ్తలతో రాంచెంద్రారెడ్డిని ముంచెత్తారు. తామందరం సమిష్టిగా కృషి చేసి వికారాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి, వికారాబాద్ కు పట్టిన పీడను వదిలిద్దామని వ్యాఖ్యానించారు. దీంతో బీఆర్ఎస్ నుంచి వచ్చిన పలువురు నాయకులు వారి కరతాళ ధ్వనులతో కేరింతలు కొట్టారు. దీంతో సభా ప్రాంగణం చప్పట్లతో..నినాదాలతో మారు మ్రోగింది. కాంగ్రెస్‌లో భారీగా చేరికలు చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉల్లాసం వెల్లువిరిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మురళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్‌నాయక్,రత్నారెడ్డి, మహిపాల్‌రెడ్డి, జాఫర్, సత్యనారాయణ, కమాల్‌రెడ్డి, జి.నర్సిములు, ఆవుటి రాజశేఖర్, దుద్యాల లక్ష్మణ్, రెడ్యానాయక్, చాపల శ్రీనివాస్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో మేరా మాటి మేరా దేశ్ అభియాన్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న పార్టీ మధ్యప్రదేశ్ ఇంఛార్జి మురళీధర్‌రావు.

## మేరా మాటి మేరా దేశ్ అభియాన్ ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో బీజేపీ ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వతంత్ర అమృతోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం మేరా మాటి మేరా దేశ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మట్టి సేకరణ జరిగింది. మున్సిపల్‌లో ప్రతి బూత్ నుండి మట్టి సేకరణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ పార్టీ ఇంఛార్జి మురళీధర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయంలో దేశ ఖ్యాతి అన్ని రంగాల్లో ఇనుమడించిందని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు భారత దేశం పెద్దన్న పాత్ర పోషించే అవకాశం దగ్గర్లలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, జాతీయ పార్టీ ఎస్టీ మోర్చా సభ్యులు బిక్కునాయక్, కాలేరు రామోజీ, మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహరెడ్డి, కల్యాణ్ నాయక్, కనకచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న రాంపల్లిదాయర,బోగారం గ్రామ యువకులు

**కీసర, సెప్టెంబరు10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలు చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపల్లిదాయర,బోగారం గ్రామాల నుండి 60 మంది యువత మంత్రి మల్లారెడ్డి సమక్షంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం,రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంత్రి సమక్షంలో చేరామని,ప్రభుత్వ పథకాలన్నీ అలాగే మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం ముందుంటామని తెలిపారు.అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, సిఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో కీసర సర్పంచ్ నాయకపు మాధురి,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,మండల యూత్ అధ్యక్షులు తటాకం భానుశర్మ,మండల మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు, మాజీ ఎంపిటిసి బెలిదె రమేష్‌గుప్తా,మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్,మేడ్చల్ నియోజకవర్గ రూరల్ మండలాల కార్యదర్శి బొడుసు సాయియాదవ్,బొడుసు రమేష్ యాదవ్,తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బిజెపి టికెట్ కోసం బుద్ది శ్రీనివాస్ దరఖాస్తు



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మేడ్చల్ నుంచి బిజెపి టికెట్ కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ ధరఖాస్తు చేసుకున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

మేడ్చల్ బిజెపి టికెట్ కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ ధరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని జగ్గంగూడ-సంపన్‌బోల్ గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ నగరంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గంకు పలువురు బిజెపి నాయకులతో కలిసి పార్టీ రాష్ట్ర కార్యాలయంకు వెళ్లి మేడ్చల్ బిజెపి టికెట్ కోసం ధరఖాస్తును ఆయన చేసుకున్నారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్నికలు రానున్న సందర్భంగ బిజెపి టికెట్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగ ధరఖాస్తుల స్వీకరణ పర్వం కొనసాగుతుందన్నారు. దీంతో బిజెపి పిలుపు మేరకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది. దీనిలో భాగంగ మేడ్చల్ నుంచి బిజెపి టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానంను కోరటం జరుగుతుందన్నారు. 30సంవత్సరాల నుంచి బిజెపి పార్టీలో పనిచేస్తున్నట్లు, పార్టీతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పార్టీ నాయొక్క సీనియార్టీని గుర్తించి తాను పార్టీకి అందించిన సేవలను గుర్తించి మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బిజెపి విజయం సాధిస్తుందని బుద్ది శ్రీనివాస్ ధీమాను వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంకు ఆయనతో పాటు బిజెపి నాయకులు నరేందర్‌రెడ్డి, నాగరాజుచారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భూ రిజిస్ట్రేషన్‌తో అన్యాయం

### -గిరిజన రైతుల ఆందోళన.. రంగ ప్రవేశం చేసిన పోలీసులు

**ధారూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** భూ రిజిస్ట్రేషన్ తో తమకు అన్యాయం జరిగిందంటూ గిరిజన రైతులు శనివారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి...మండల పరిధిలోని రాంపూర్ తండా గ్రామంలో పలువురు రైతులు లున్నిసా బేగం నవాబు పేరిట ఉన్న భూమిని దశాబ్ద కాలంగా గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నారు. అందులో 1000 ఎకరాలకు గా ం 70 ఎకరాల భూమిని ఇతరులు రిజిస్ట్రే షన్ చేసుకోవడంతో గిరిజన రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తుండగా, పోలీసు లు వచ్చి బాధిత రైతులను అదుపు చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ...నవాబు నుంచి కూతురుకు, కూతురు నుండి ఇతరులకు రిజిస్ట్రేషన్ జరిగిన పత్రాల ప్రకారం చేశామని ,కొంతమంది తండా వ్యక్తులు సంబంధం లేదు అని, లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారని తెలిపారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధిత రైతులు

## 5 ఏళ్ళు గడిచినా కొడంగల్‌కు బీఆర్ఎస్ చేసిందేమి లేదు

### -టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**కొడంగల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త**

5 సంవత్సరాలు గడిచిన కొడంగల్‌కు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు.ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లబాద్‌కు చెందిన మాజీ పీఏసీస్ అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డితో పాటు దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాలకు చెందిన బీఆర్ఎస్,బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలతో కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతు ఐదేళ్ళు గడిచినా బీఆర్ఎస్ కొడంగల్‌కు చేసిందేమి లేదన్నారు. నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పడావు పెట్టారని, బొంరాస్‌పేట్,దౌలా _బాద్ మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయలేదన్నారు.తాను తీసుకువచ్చిన వేటిని ఈ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని ముక్కలు చేసి రెండు జిల్లాల్లో కలిపారని,ఇప్పటి వరకు కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయలేకపోయారని ధ్వజమెత్తారు. కొడంగల్ గడ్డపై ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని,అప్పుడే కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కొడంగల్‌కు ఏం చేశారని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. హరీష్‌రావు, కేటీఆర్,కేసీఆర్‌లు కేవలం వారి ప్రాంతాలకే మంత్రులు,సీఎంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సారి కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈనెల 17న తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో విజయభేరి మోగించబోతున్నామని, కొడంగల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రావ్, వీరణ్ణ,దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



చేవెళ్లలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** భూ పోరాటానికి ముందుగా శ్రీకారం చుట్టిన వీరమాత చాకలి ఐలమ్మసేవలు చీరస్మరణీయమని, ప్రతి ఒక్కరు ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని రాష్ట్ర గనుల, భూగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సూచించారు.చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పుసర్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అమె విగ్రహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి పూల మాలలువెసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా రాష్ట్ర గనుల, భూగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తోలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాతను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సామాజిక ఆధునిక పరిణామానికినాంది పలికిన స్త్రీ ధైర్యశాలని, తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారంగా నిర్వహిస్తున్నామన్నారు. అగ్రకులాల స్త్రీలు, దోరసానులు, తమను కూడా దోరా అని ఉత్పత్తి కులాల చేత పిలుపించుకునే సంస్కృతికి చమరగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందు వరుసలో ఉన్నారన్నారు. ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అఘూయిత్యం చేయించేవారని,ఈ భూమినాది..పండించిన పంటనాది.. తీసుకువెళ్లడానికి దోరెవ్వడు ..నాప్రాణం పోయకే పంట భూమిని మీరు దక్కించుకోవాలని దోరల గుండెలకు మాటల తూటాలను వదిలారన్నారు. తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి,జడ్పిటిసి మర్పల్లి మాలతీ, మండల రజక సంఘం నాయకులు శ్రీనివాస్, రాజేష్, మల్లేష్,మధు, శ్రీనివాస్, రాకేష్, జంగయ్య, శ్రీశైలం,శ్రీనివాస్,పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు రఘువీర్‌రెడ్డి, మంగలి యాదగిరి, కుంచం శివకుమార్, మాణిక్యరెడ్డి, చందు, పామెన వెంకటేష్, నాగార్జున్‌రెడ్డి, చంద్రశేఖర్, మహేష్, ఘుని పాల్గోన్నారు.

### చేవెళ్ల మండల కేంద్రంలో...

తెలంగాణ ఉద్యమకారిణి చాకలి ఐల మ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ 38వ వర్దంతిని పుసర్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అమె విగ్రహానికి కలిసి పూల మాలలువెసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భూ పోరాటానికి ముందుగా శ్రీకారం చుట్టిన వీరమాత చాకలి ఐలమ్మసేవలు చీరస్మరణీయమని, ప్రతి ఒక్కరు అమె అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అద్య క్షుడు వెంకట్‌స్వామి, సున్నపు వసంతం,చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి గుండాల రాములు, ఆగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాసన్నగారి మాణిక్యరెడ్డి పాల్గోన్నారు.



చేవెళ్లలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వెసి నివాళులర్పిస్తున్న చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ,చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

# ఇందిరమ్మ కళల రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### మోసపూరిత పార్టీలను నమ్మి మోసపోవద్దు : తిరగబడదాం..తరిమికోడదాం సభలో వీర్లపల్లి శంకర్



నర్సప్పగూడలో జరిగిన తిరగబడదాం.. తరిమికోడదాం.. కార్యక్రమంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దేశాభివృద్ధిని అందించిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని టిపిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో చేపట్టిన తిరగబడదాం.. తరిమికోడదాం అనే కార్యక్రమానికి నందిగామ మండలం నర్సప్పగూడలో ఆపూర స్పందన లభించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో నిపులు చెరిగారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్ర చారిత్రాత్మక మని ఇలాంటి యాత్ర దేశంలోఏ రాజకీయ నాయకులు ఇప్పటివరకు చేయలేదని అన్నారు. దేశంలో నానాటికి దిగజారుతున్న రాజకీయ విలువలను కాపాడం, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ప్రజలను సంఘటితం చేసేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ చరి త్రంలో ఓమైలురాయని అన్నారు. ఈయాత్రతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. మతతత్వ విద్వేషాలతో దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపి రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిటిపిలు కిమ్ముకృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లె కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వసుల బుచ్చయ్య, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, బి. జంగయ్యగౌడ్, పిట్టెల రాములు, రూప్‌సింగ్, పాత్లవత్ శ్రీనునాయక్, సూక్యానాయక్, మంకాల శ్రీశైలం, తడకల జంగయ్య, నవాబ్‌పేట రవిందర్‌గౌడ్, మేకగూడ, సర్పంచ్ పాండురంగారెడ్డి, అంజియాదవ్, బి.నర్సింలు, రాజుగౌడ్, జ్ఞానేశ్వర్ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు

### టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతవుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమనీ టీపీసీసీ చీఫ్ ఏ.రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం బొంరాస్‌పేట్ మండలం టేకులగడ్డ తాండాకు చెందిన 50 మంది బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా ఏ.రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. కేసిఆర్ కుటుంబ పాలనను సాగిస్తు ప్రజా ధనాన్ని లూటి చేస్తున్నారని విమర్శించారు. అవినీతి పాలనను అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇక ముందు బిఆర్ఎస్ దుకాణం బంద్ కావడం ఖాయమని జోస్యం చెప్పా రు. ప్రజలంతా ఇందిరమ్మ పాలనను కోరుకుం టున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌యంపిపి దేశనాయక్, నరసింహనాయు డు, కాంగ్రెస్‌పార్టీ కార్యాకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన

**నందిగామ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** నందిగామ మండలం సలేంద్రిగూడలో ఆదివారం జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ టిడిపి, బీఎస్పి, ఎంఎస్పీ పార్టీల నుంచి రాజకీయ ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు కేశంపేట ఎంపిపి ఎల్లనమోని రవికుమార్, జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ జడ్పీవైస్ చైర్మన్ ఎన్ నవీన్ కుమార్‌రెడ్డి, జిల్లా సర్పంచు సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి, రంగాపూర్ సర్పంచ్ ఏనుగొండ రమేష్ గౌడ్‌తో కలిసి పూజలు చేశారు. ఈ వేడుకలల్లో బిఆర్ఎస్ నాయకులు జింకల చంద్రశేఖర్, గోవు రవికుమార్, గోవు నర్సింలు, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్‌గోపాల్, రాజ్యలక్ష్మి, తోట మహేందర్, కల్లకోట శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, అంజప్ప, శేఖర్‌అప్ప, యాదయ్య, రాజు చరణ్, శ్రవణ్ కుమార్, తుప్పుడు నర్సింలు తదితరులు పాల్గొని పూజలు చేశారు.

**లోక కళ్యాణం కోసమే..**

లోక కల్యాణం కోసమే భగవంతుడు అవతారం ఎత్తారని భక్తిమార్గం ద్వారానే ముక్తి మార్గమని టిపిసిసి ప్రదాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం సలేంద్రిగూడలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తేనే కుటుంబంలో, సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని శతాలమాత ఆశీస్సులతో ప్రజలందరికి మంచి జరగాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవాబ్‌పేట రవిందర్‌గౌడ్, జ్ఞానేశ్వర్, రాధాకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, జంగ రజనీకాంత్, దూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో పూజల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్



కాంగ్రెస్ పార్టీలో చేరికల దృశ్యం

## నానక్‌నగర్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**యాచారం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు, వార్డు సభ్యులు జోగు ధనరాజ్ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు మహిపాల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలోని అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు ఎలాంటి న్యాయం చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జోగు సత్తయ్య, నక్క శ్రీశైలం, జోగు శ్రీనివాస్, కట్టెల చంద్రయ్య, శేఖర్‌రెడ్డి, జంగయ్య, నర్సింహ, జంగారెడ్డి, పాండు, పెద్దయ్య, శ్రీకాంత్, కిరణ్, ప్రశాంత్, లక్ష్మణ్, మహేందర్, మల్లేష్, నరేందర్, శేఖర్, భగవంత్‌రెడ్డి, కొప్పు లింగయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని నానక్‌నగర్‌కు చెందిన పలు పార్టీల నాయకులు ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయన్నారు. అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందివనపర్తిలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

**దేవాలయాలకు పోటెత్తిన భక్తులు**



నందివనపర్తిలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

**యాచారం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ వ్యవసాయ ఆధారిత సమాజ సంప్రదాయ, సామూహిక తాత్విక బోనాల పండుగ సందర్బంగా మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, ఉపసర్పంచ్ మూదెడ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు బండి ఉమారాణి అలెగ్జాండర్, తెలగమల్ల అనిత రవీందర్, జై భీమ్ అధ్యక్షులు కర్ణ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ హాజరయ్యారు. తెల్లవారుజాము నుండే అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి తొలి బోనం సమర్పించారు. డప్పు చప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాలు, పూనకంతో శివసత్తుల నృత్యాలతో వీధి వీధి తిరుగుతూ ఊరేగించారు. పోతురాజుల విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్దంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో భాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వర్షాలు విస్తృతంగా కురిసి పంటలు బాగా పండేలా చూడాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటు వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తిశ్రద్దలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాధిక శేఖర్‌గౌడ్, కుందూరి రామనాథం, మేకం శంకర్, కలె యాదయ్య, నుకం మహేందర్, పెరుమాండ్ల రమేష్, పెరుమాండ్ల యాదయ్య, మరాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చూసే బిఆర్ఎస్‌లోకి వలసలు

**ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: సిఎం కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసే బిఆర్ఎస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని సూర్యనాయక్‌తాండా, మేడిచెట్టుతాండా, గట్టెవానితాండా, నర్సానాయక్‌తాండాలకు చెందిన బిజేపి, కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 300 మంది ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని అన్నారు. సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నామని ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు రాము, సంతోష్, పాండు, అనిల్, గణేష్, బుద్ద, బలరాం, మోహన్, శంకర్, రమేష్.నరేష్, విఘ్నేష్, రవి, శీనులు అన్నారు. పట్నం నరేందర్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో భారాసలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు



ముస్తాబైన అంబురామన్న దేవాలయం

## అడవి ఒడిలో అంబురామేశ్వరుడు

**నేడు తట్టెపల్లి అంబురామన్న జాతర**

**పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** శ్రావణమాసం ప్రారంభం నుంచి ముగింపు వరకు భక్తులతో కిటకిటలాడుతు, తెలంగాణ, కర్ణాటక సరిహద్దులోని దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రశాంతమైన వాతవరణంలో సకల జనుల కోర్కెలు తీర్చే కొంగు బంగారమై వెలిసిన అంబు రామేశ్వరుడు పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి ప్రాంతంలో వెలిసింది. శ్రావణమాసం చివరి సోమవారం(నేడు) నిర్వహించే అంబురామన్న జాతరకు తెలంగాణలోని వికారాబాద్, మెదక్, రంగారెడ్డి, హైద్రాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని కుంచారం, బీదర్, సేడెం, చించోలి తదితర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. శ్రావణమాసం నెల రోజుల పాటు నియమనిష్టలతో చేసిన దీక్షలను స్వామివారిని దర్శించిన అనంతరం విరమింపజేస్తారు. ఇక్కడ లభించే ఐదాకుల పుండికూరకు ఎంతో ప్రత్యేకత ఉంది. వాటిని ఇంటికి తీసుకెళ్ళి వంటకాలలో ఆహారంగా వినియోగిస్తారు. వీటిని భుజించడం వల్ల సర్వరోగాలు నయమవుతాయని భక్తులు విశ్వశిస్తారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం రూ.50 లక్షలు కేటాయించారు. ఇట్టి నిధులతో భక్తులు సేద తీరడం కోసం షెడ్ల నిర్మాణం, ప్రత్యేక దారుల నిర్మాణం, సిమెంటు రొడ్లు తదితర పనులు చేపడుతున్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



మేడ్చల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

**మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త :** తెలంగాణ సాయుద పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మేడ్చల్‌లో నిర్వయించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహనికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, నాయకులు దశరథ, అశోక్, సోమనాథ్, సురేష్ చారీ, గోవింద్, ఉదయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేర మాటి మేర దేశ్ కార్యక్రమం



గుండ్లపోచంపల్లిలో ర్యాలీ నిర్వయిస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త :** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల స్ఫూర్తిని ప్రతి ఇంటికి అందించాలనె ఉద్దేశ్యంతో మేర మాటి మేరదేశ్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వయిస్తున్నదని బిజెపి జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నాడు. అజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో బిజెపి నాయకులు మేర మాటి మేర దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో హనుమాన్ దేవాలయంలో కళశ పూజ నిర్వహించి, గ్రామంలో ర్యాలీగా తిరిగి ప్రతి ఇంటి నుండి మట్టిని, బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లు, పౌరులను గౌరవించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం డిల్లీలో ఏర్పాటు చేస్తున్న అమరుల స్తూపం అమృత్ వాటికకు ఇంటింటి నుండి సేకరించిన మట్టిని, బియ్యాన్ని పంపించనున్నామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రవీందర్ గౌడ్, సురేందర్, శ్రీధర్, మహేష్, కొండల్, నవీన్, శ్రీకాంత్, వెంకటేష్, నవనీత, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**-నేటి నుంచి నిరవధిక సమ్మె**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఆదివారం అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె గోడ పత్రికను విడుదల చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల తహశీల్దార్ కృష్ణకు సమ్మె నోటీసును ఇచ్చారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ల, సహయకుల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ-ఏఐటీయూసీ, సిఐటియూ) ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి.సుచిత్ర, ఏఐటీయూసి ప్రధానకార్యదర్శి కల్లూరి జయచంద్ర, సీఐటీయూ కార్యదర్శి చింతల యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సభిత, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, వెంకట లక్ష్మి, చంద్రకళ, మంగాదేవి, విశావి, హైమవతి, రమ, సుభద్ర, తులసీ, పున్నమ్మ, పుష్ప, కవిత, బాలమణి, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర గనులు, భూగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**

**తాండూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భుగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు డివిజన్ పరిధిలో పంచాయితీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ నూతన కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ఆదివారం మంత్రి మహేందర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు చేరువగా మెరుగైన సేవలు అందించే లక్ష్యంతోనే ప్రభుత్వం జిల్లాలు, మండలాలు, పంచాయితీలు, డివిజన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాటికి అనుగుణంగానే దశల వారిగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు నిరంతరం అధికారులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇకపై వికారాబాద్‌కు వెళ్లే పని లేకుండా తాండూరు సబ్ డివిజన్‌కు సంబంధించిన పనులన్ని తాండూరులోనే జరుగుతాయని, కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందికి గురి కాకుండా ఎప్పటికప్పుడు పనులన్నీ సజావుగా సాగుతాయని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిపైన కూడ దృష్టి సారించి చిన్న చిన్న తండాలు 500జనాభా ఉన్న గ్రామాలన్నింటినీ పంచాయితీలు చేసి దానికి అనుగుణంగా సేవలందించాలనే ఉద్దేశంతోనే నేడు సేవా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అన్నారు. నిరంతరం అధికారులు అందుబాటులో ఉండి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పనులన్నీ సజావుగా సాగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ తారా సింగ్, జడ్పిటీసీ మంజుల, ఎంపీపీ అనిత, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మండల పంచాయితీ అధికారి రతన్‌సింగ్, ఏఈ నందిని, సంతోష్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాంలింగారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**

**వికారాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జిల్లా స్థాయి అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్ మాట్లాడుతూ, పెత్తందారి వ్యవస్థకు, దొరల పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. మహిళ అయి ఉండి తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటారని కొనియాడారు. దొరల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ధీరవనిత ఐలమ్మ అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, ఎంపీడీవో సత్తయ్య, రజక సంఘం అధ్యక్షులు మారుతి, దత్తు, చిట్టంపల్లి రాములు, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు క్రిష్ణయ్య, రాష్ట్ర ఉత్సవాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, జిల్లా ఎస్సీ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు జగదీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బుయ్యని బ్రదర్స్‌కు కాంగ్రెస్ పిలుపు ?

**తాండూరు నుంచి పోటి చేయాలని రేవంత్ బంధువుల ఆహ్వానం**

**తాండూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తాండూరు అసెంబ్లి నియోజకవర్గం నుంచి పోటి చేయాలని పరిగి బుయ్యని బ్రదర్స్‌కు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమీప బందువుల నుంచి పిలుపు వచ్చినట్లు తెలిసింది. పరిగి నుంచి పోటి చేసేందుకు సిద్దపడిన డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి బిఆర్ఎస్ నుంచి టికెట్ దక్కలేదు. అయితే అదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి బరిలో దిగడం దాదాపు ఖరారు అయింది. దాంతో మనోహర్‌రెడ్డిని తాండూరు నుంచి దించాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది. అయితే ఈ నియోజకవర్గం నుంచి బీసీ నేత ఎం మాణిక్‌రావు తనయుడు రమేష్ మహరాజ్ పోటి చేసేందుకు సిద్దమైనారు. అయితే ఏఐసిసి పెద్దలు కేఎల్ఆర్‌ను దించాలని సంప్రదింపులు జరిపి చివరకు ఒప్పించినట్లు సమాచారం. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమీప బందువులు మనోహర్‌రెడ్డి పేరు తెరపైకి తెచ్చారు. ఆయన నిరాకరించినట్లయితే మనోహర్‌రెడ్డి సోదరుడు ఆర్‌బిఎల్ యజమాని బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పేరు ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాల సమాచారం. ఏది ఏమైన బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌లో టికెట్ కోసం రాజకీయ ఎత్తుగడలు ఎక్కువైనాయి.

## ఘట్‌కేసర్ ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని ముదిరాజ్ సంఘం భవనం ఆవరణలో ఆదివారం మెడబోయిన నరేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికపై చర్చించారు. ఈసందర్భంగా సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బర్ల కిష్టయ్య, ప్రధానకార్యదర్శిగా రెడ్డబోయిన శ్రీశైలం, కోశాధికారిగా బర్ల అంజనేయులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బర్ల అంజనేయులు, బర్ల హరిశంకర్, బర్ల రాధాకృష్ణలతో పాటు సలహాదారులు, సభ్యులు పాల్గొన్నారు.

## 627 మందికి వైద్య పరీక్షలు..మందుల పంపిణీ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో నీలిమ వైద్యశాల అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం లింగాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా 627 మందికి బిపి, షుగర్, గుండె, ఎముకలు, స్త్రీల సంబంధిత, సాధారణ వ్యాధులకు పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు వైద్య శిభిరాన్ని సందర్శించారు. పేదప్రజలకు 50 శాతం రాయితీపై వైద్యం, మందులు అందించేందుకు ఆరోగ్యకార్డులను అందజేశారు. నీలిమ ఆసుపత్రి సీఓఓ నీలిమ, సిబ్బంది భరత్‌రెడ్డి, వార్డుసభ్యులు వర్త్య పవన్‌నాయక్, మందుల మయూరి, మాజీ ఉపసర్పంచులు బోనకూర్తి అర్జున్, ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు మహేందర్, సురేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళితజనోద్దరణకు, మహిళా రిజర్వేషన్లకు అంబేద్కర్ కృషి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్దభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ల డానికి 126వ వారం నిత్యపూల కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఎస్‌సీ మోర్చ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు-అంకుశాపూర్ మాజీ ఎంపిటిసి కప్పరగళ్ల కరుణాకర్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళుల అర్పించారు. అంటరానితం, కులవ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ అందించిన సేవలను ఆయన కొనియాడారు. భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేయగా మహిళలు సాధించిన పురోగతిపై సంఘం అభివృద్ధి ఉంటుందని అంబేద్కర్ మాటలను నవీన్‌కుమార్ సూక్తిగా చెప్పారు. ఈసందర్భంగా పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ 38వ వర్దంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నర్సింగ్‌రావు, బాలయ్య, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, సత్యం, గణేశ్‌గౌడ్, అంజయ్య, వెంకటేశ్వరావు, భానుచందర్, రాకేశ్, ఉపేందర్, కృష్ణంరాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన దృశ్యం

## రెడ్డి సంఘం బలోపేతానికి కృషి చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పేద రెడ్డి కులస్థుల సంక్షేమం కోసం కృషి చేయాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కరీంగూడరోడ్డులోని లక్ష్మీగార్డెన్స్‌లో ఆదివారం జరిగిన ఘట్‌కేసర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆగష్టు 27న రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించగా కట్టా జనార్దన్‌రెడ్డితో పాటు నూతన కమిటీ ఎన్నిక అయ్యింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు చేపట్టగా శాలువాలతో సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కట్టా జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడిల సంజీవరెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా అల్వా జైపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా గడిల రాంచందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డిలు ప్రమాణం చేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అంతకుముందు పనిచేసిన పాత కార్యవర్గం అధ్యక్షులు కొంతం రాంరెడ్డితో పాటు కార్యవర్గాన్ని సన్మానించి వీడ్కోలు పలికారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలు ఐక్యంగా ఉండి రాజకీయాల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కొమ్మిడి రాఘవరెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో జి-20 సమ్మిట్ వసుదైవ కుటుంబం




ఏయూలో జి-20 సమ్మిట్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో సీటీఓ సి.మల్లేశ ఆధ్వర్యంలో వసుదైవ కుటుంబం (ఒకే భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు) కార్యక్రమం నిర్వహించారు. జి-20 సమ్మిట్ నేపథ్యంతో వాలీంటర్లు నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుక్కడ్ నాటకం ప్రదర్శించి వసుదైవ కుటుంబంపై తెలియజేశారు. ఒక సంస్కృతి పదబంధం, ప్రపంచం ఒక కుటుంబం, ప్రపంచ ఐక్యత, పరస్పర అనుసంధాన భావను కల్గిఉంటుందన్నారు. పేదరికం, సంఘర్షణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి వ్యక్తులు, దేశాల మధ్య పరస్పర గౌరవం, సహనం, సహకారం కోసం జీ-20 సమ్మిట్ అందరి సంక్షేమాన్ని ప్రోత్సహిస్తుందని మల్లేశ్ తెలిపారు.

## మేడ్చల్ ఎమ్మెల్యే టికెట్‌కు ఎంపిపి వైఎస్ఆర్ దరఖాస్తు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థితత్వం కోసం ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ధరఖాస్తు చేసుకున్నాడు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి చౌరస్తాలోని బిజెపి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం 30 వాహనాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా పార్టీకి సేవలు అందిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి స్థానికుడనే నినాదంతో మేడ్చల్ నుంచి శాసనసభ ఎన్నికల బరిలో దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈమేరకు ఆదివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్రకార్యాలయంలో ధరఖాస్తు కమిటీ సభ్యులకు ఆయన తన అభ్యర్థి ధరఖాస్తును అందజేశారు. మేడ్చల్ నియోజకవర్గం అవినీతి అడ్డగా మారిందని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగుచెందారని ప్రత్యామ్నాయంగా ఓటర్లు బిజెపి వైపు చూస్తున్నారని ఈసారి పార్టీ నేతల అండ, కార్యకర్తల సహకారంతో మేడ్చల్‌లో కాషాయం జెండా ఎగురవేస్తామని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కిడ్నీ రోగి విజయలక్ష్మికి సన్‌రైజ్ ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** రెండు కిడ్నీలు చెడిపోయి దయాలసిస్ చేయించుకుంటున్న ఒకూలీకి సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు ఆర్థికసాయం చేసింది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కార్యాలయంలో ఆదివారం దయాలసిస్ రోగి గోరకంటి విజయలక్ష్మికి ట్రస్టు ద్వారా రూ.10 వేలు ఆర్థికసాయం చెక్కును అందజేశారు. పేదకుటుంబానికి చెందిన విజయలక్ష్మి వారానికి రెండు సార్లు దయాలసిస్ చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో ట్రస్టు ద్వారా ఆమె సాయం అందించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి సుందర్‌రావు, సభ్యులు ఐలయ్య, దేవేందర్, సత్యం, బంగారు బాబు, శ్రీకాంత్, అనిల్‌సింగ్, జె.రమేశ , ఎస్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.